# మీ బిడ్డ యొక్క టీకాకరణల గురించి
# ఇది ఒక ముఖ్యమైన ఆరోగ్య సందేశం

ఒంటారియో టీకాల సమయ సారణిని అనుసరించి మీ బిడ్డకు పూర్తిగా టీకాలు వేశారు అనడానికి చట్ట ప్రకారం పీల్ పబ్లిక్ హెల్త్ వారికి నిర్ధారణ కావాలి. పీల్ పబ్లిక్ హెల్త్ వారి ఫైళ్ళలో మీ బిడ్డ యొక్క టీకాకరణ రికార్డులు లేవు లేదా ఒంటారియో ప్రమాణాల ప్రకారం మీ బిడ్డకు టీకాకరణలు జరిగినట్లు మీ బిడ్డ రికార్డులు చూపటం లేదు.

మీ కుటుంబ వైద్యులు మీ బిడ్డ టీకాకరణ సమాచారాన్ని పీల్ పబ్లిక్ హెల్త్ వారికి ఇవ్వలేదు. తల్లి/తండ్రి (లేదా సంరక్షకుని)గా మీ బిడ్డ యొక్క టీకాకరణ రికార్డులు మాకు తప్పనిసరిగా అందించాలి.

**అవసరమైన టీకాకరణలు**
18 నెలల కంటే తక్కువ వయసు గల పిల్లలందరికీ తప్పనిసరిగా వేయాల్సిన టీకాలు మరియు బూస్టర్ షాట్లు:

- డిఫ్తీరియా
- పోలియో
- ధనుర్వాతం (లాక్‌జా అని కూడా అంటారు)
- పొంగు
- గవద బిళ్ళలు
- రుబెల్లా (జర్మన్ మీజిల్స్ అని కూడా అంటారు)

పిల్లలు సరైన టీకాలను ఖచ్చితమైన సమయాలలో తప్పనిసరిగా పొందాలి.

**అందించాల్సిన మీ బిడ్డ టీకాకరణ రికార్డులు :**

మీ బిడ్డకు వేయాల్సిన టీకాకరణలను ఎప్పటికప్పుడు ఖచ్చితంగా వేసినట్లయితే, ఈ క్రింది పద్ధతులలో ఒకదాని ద్వారా దయచేసి ఆ సమాచారాన్ని పీల్ పబ్లిక్ హెల్త్ వారికి అందించండి:

- **905 799 7700కు మాకు కాల్ చేయండి**. మీరు అవసరమైతే, ఒక అనువాదకుని ఏర్పాటు చేస్తాం. మీరు కెలెడాన్‌లో నివసిస్తున్నట్లయితే, 905-584-2216కు కాల్ చేయాలి.
- **ఆన్‌లైన్ WWW.IMMUNIZEPEEL.CA** పై
- **మెయిల్ ద్వారా లేదా స్వయంగా అందించవలసిన చిరునామా :**

Immunization Records
Peel Public Health
7120 Hurontario Street
P.O. Box 630
Mississauga, ON L5M 2C5

రికార్డులను మీరు పోస్టు ద్వారా పంపిస్తున్న యెడల - ఒరిజినల్ డాక్యుమెంట్ కాకుండా - నకలును మాత్రమే పంపుతున్నట్లు నిర్ధారించుకోండి. ఆ రికార్డులను మీరు స్వయంగా అందిస్తున్నయెడల మీతోపాటు ఒరిజినల్ డాక్యుమెంట్ కూడా తీసుకురండి, మా ఫైళ్ళ కొరకు మేము ఒక కాపీ చేసుకుంటాం.

**మీ బిడ్డ టీకాలన్నీ ఎప్పటికప్పుడు వేయించండి**

మీ బిడ్డ టీకా పొందాల్సి వుంటే :

1. మీ కుటుంబ వైద్యుని లేదా మీరు క్రమబద్ధంగా వెళ్ళే క్లినిక్‌ని సందర్శించడానికి టీకాకరణ అప్పాయింట్‌మెంట్‌ను పొందండి.
2. ఒకసారి మీ బిడ్డకు టీకా వేసిన యెడల, **ఆ సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా పీల్ పబ్లిక్ హెల్త్‌కి** పంపించాలి.

**పాఠశాలకు హాజరు కావటానికి అనుమతి**

ప్రస్తుత కాలానికి సంబంధించినంత వరకూ టీకాలు వేసినట్లు నమోదైన టీకాకరణ రికార్డులు లేని విద్యార్థులు **పాఠశాలకు పోవటానికి అనుమతించబడరు.** ఇలా జరగకుండా ఆపటానికి మీ పిల్లల రికార్డును అప్‌డేట్ చేయటానికి పీల్ పబ్లిక్ హెల్త్ సహాయం చేస్తుంది.

**కెనడా వెలుపల టీకాలు**

పీల్ పబ్లిక్ హెల్త్ వారు విద్యార్థి టీకాకరణ రికార్డులను అంగ్లంలోనికి ఉచితంగా అనువదిస్తారు. మీ బిడ్డ రికార్డుల అనువాద ఏర్పాటుకు 905-799-7700 నెంబర్‌లో మమ్మల్ని సంప్రదించండి. మీరు కెలెడాన్‌లో నివసిస్తున్నట్లయితే, 905-584-2216కు కాల్ చేయాలి.

**ఓహెచ్ఐపి కార్డు లేదా ?**

మీ బిడ్డ ఒంటారియో హెల్త్ కార్డు (ఓహెచ్ఐపి)ని కలిగి వుండనట్లయితే, అతనికి/ఆమెకు మేము ఉచితంగా టీకా వేస్తాం.

అప్పాయింట్‌మెంట్ తీసుకోవటానికి 905-799-7700 నెంబర్‌లో పీల్ పబ్లిక్ హెల్త్‌కు కాల్ చేయండి. మీరు కెలెడాన్‌లో నివసిస్తున్నట్లయితే, 905-584-2216కు కాల్ చేయాలి.

**టీకాలు మీ బిడ్డకి రక్షణనిస్తాయి**

- టీకాలు పిల్లలను ప్రమాదకరమైన సాంక్రామిక వ్యాధుల నుండి కాపాడతాయి.
- మీ బిడ్డలకు వారి జీవితాంతం టీకాలు వేయిస్తుండాలి.
- మీ బిడ్డ టీకా వేయించుకున్న ప్రతిసారీ మీ బిడ్డ యొక్క టీకాకరణ రికార్డులను పీల్ పబ్లిక్ హెల్త్ వారికి పంపించండి.

మీకేమైనా సందేహాలున్న యెడల దయచేసి **905 799 7700**కు కాల్ చేయండి. మీరు కెలెడాన్‌లో నివసిస్తున్నట్లయితే, 905-584-2216కు కాల్ చేయాలి. మీకు అవసరమనిపిస్తే ఒక అనువాదకుని మేము ఏర్పాటు చేయగలం. మీరు మాట్లాడే భాషను ఏజంటుకు తెలపండి మరియు ఆ ఏజంటు మీరు మాట్లాడే భాష అనువాదకునికి మిమ్మల్ని కలుపుతాడు.

ధన్యవాదాలు

టీకాకరణ రికార్డుల బృందం
పీల్ పబ్లిక్ హెల్త్

Region of Peel
Working for you
Public Health